క్లుప్తంగా

12న వాహనాల వేలం

సూర్యాపేట : సూర్యాపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో సీజ్ చేసిన 7 వాహనాలకు ఈ నెల 12న సూర్యాపేట ఎక్సైజ్ స్టేషన్‌లో వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ తిరుపతిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలంలో ఆటో, బజాజ్ పల్సర్, ప్యాషన్ ప్రో, ట్రాక్టర్ అండ్ ట్రాలీ, హీరో డ్యూట్, టీవీఎస్ ఎక్స్‌ఎల్, మహేంద్రా బొలేరో, బజాజ్ సీటీ 100 వాహనాలు ఉన్నాయని తెలిపారు. వివరాల కోసం కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

నాగటి నారాయణ కృషి ఎనలేనిది



నాగటి నారాయణ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యూటీఎఫ్ నాయకులు

సూర్యాపేటటౌన్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా నాగటి నారాయణ కృషి ఎనలేనిదని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీహెచ్.రాములు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని టీఎస్ యూటీఎఫ్ కార్యాలయంలో నాగటి నారాయణ ప్రథమ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సోమయ్య, అరుణభారతి, వెంకటయ్య, వీరారెడ్డి, వెంకన్న, పాపిరెడ్డి, ఆడం, రమేష్, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ



నివాళులర్పిస్తున్న రామచంద్రయ్య

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని బీజేపీ కార్యకర్త చీమల కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని మంగళవారం భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా కుమార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సీహెచ్.హన్మంతు యాదవ్, సహాయకులు దీన్‌దయాళ్, ఎం.యాదగిరి, సంతోష్‌నాయక్, ఉప్పలయ్య, యాకస్వామి, శ్రీనివాస్‌రెడ్డి, జ్యోతి, మంజుల పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే క్రైస్తవుల అభివృద్ధి



అబ్రహంను సన్మానిస్తున్న దుర్గం ప్రభాకర్

ఆత్మకూర్ (ఎస్) : బీఆర్‌ఎస్ పార్టీతోనే క్రైస్తవుల అభివృద్ధి సాధ్యమని సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దుర్గం ప్రభాకర్ అన్నారు. మంగళవారం శెట్టిగూడెం గ్రామంలోని కృపా చర్చిలో స్థానిక పాస్టర్ పుల్లూరు బోయాజ్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం పదవీ విరమణ చేస్తున్న అబ్రహంను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జి.శాంతయ్య, రవీందర్, జలగం జేమ్స్, పంది మార్క్, వరికుప్పల మత్తయి, బానోత్ సుధాకర్, కిరణ్ బాబు, పాల్వాయి అజయ్ పాల్గొన్నారు.

జిల్లా ప్రధాన కార్యదర్శిగా పాల్వాయి పరశురాములు



నూతనకల్ : ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండల పరిధిలోని వెంకెపల్లి గ్రామానికి చెందిన పాల్వాయి పరశురాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ జిల్లా సర్వసభ్య సమావేశంలో ఆయన ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పరశురాములు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తన ఎన్నికకు సహకరించిన జిల్లా, రాష్ట్ర నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఆలయంలో అన్నదానం

కోదాడరూరల్ : పట్టణంలోని అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం దాతలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతాభిషేకాలు, ఆకుపూజ, పుష్పాలంకరణ వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దాతలు గుండా సోమేశ్వరరావు, వెంకటలక్ష్మి, ప్రవీణ్‌కుమార్, సత్యనారాయణ, సుమతి, హుస్సేన్‌రావు, విజయలక్ష్మి, మాధవి, నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు ఉన్నారు.



అన్నదానం చేస్తున్న దాతలు, నిర్వాహకుల

వసతుల్లేని వైకుంఠధామాలు!

- వినియోగించుకోలేక పోతున్న ప్రజలు
- నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం
- సౌకర్యాలు కల్పించాలని వేడుకోలు



కర్విరాలలోని వైకుంఠధామం

తుంగతుర్తి: రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో నిర్మించిన వైకుంఠ ధామాలు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. నిర్మాణాలు పూర్తయి ఏడాది గడుస్తున్నా కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో ప్రజలు వాటిని వినియోగించుకునేందుకు ముందుకు రావడం లేదు. లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన వైకుంఠ ధామాలు కొన్ని గ్రామాల్లో అలంకార ప్రాయంగా మారాయి. దీంతో ప్రభుత్వ లక్ష్యం నిరుగారుతోంది.

24 పంచాయతీల్లో నిర్మించినా..

మండలంలో 24 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం ద్వారా ఒక్కొక్క వైకుంఠ ధామాన్ని రూ.12.50లక్షలతో నిర్మించారు. వీటితో వైకుంఠ ధామాల్లో బర్నింగ్‌షెడ్, టాయిలెట్స్, విద్యుత్, నీటి సౌకర్యం కల్పించాల్సి ఉంది. కానీ గ్రామాల్లో నిర్మించిన వైకుంఠ ధామాలకు కొన్నిచోట్ల విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయలేదు. మరికొన్ని చోట్ల విద్యుత్ మీటర్లు బిగించలేదు. దీంతో వినియోగంలోకి రాకుండా పోయాయి. అలాగే వైకుంఠ ధామాల్లో నీటి సౌకర్యం కల్పించాల్సి ఉన్నా గానుగుబండ, తుంగతుర్తి, వెంపటి గ్రామాల్లో మాత్రమే నీటి సౌకర్యం కల్పించారు. మిగతా 21 గ్రామల్లో నీటి సౌకర్యం కల్పించలేదు.

మూడు నాలుగు పల్లెల్లోనే వినియోగంలోకి..

మానాపురంలో వైకుంఠ ధామం పనులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. వైకుంఠ ధామాలు ఉన్నా మూడు, నాలుగు గ్రామాల్లో మాత్రమే వినియోగంలోకి వచ్చాయి. మిగతా గ్రామాల్లో మృతి చెందిన వారి అంత్యక్రియలను ప్రజలు సొంత భూముల్లోనే నిర్వహిస్తున్నారు. అలాగే వైకుంఠ ధామాలు గ్రామాలకు దూరంగా నిర్మించడంతో ప్రజలు వినియోగానికి ఆసక్తి చూపడం లేదు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి అన్నిరకాల సౌకర్యాలు కల్పించి వినియోగంలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

వసతులు కల్పించాలి



వైకుంఠ ధామాల్లో కనీస వసతులైన నీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలి. వైకుంఠ ధామాల్లో అన్నిరకాల వసతులు లేకపోవడం వల్లే ప్రజలు వినియోగించుకోలేకపోతున్నారు.ఇప్పటికైనా వసతులు కల్పించాలి.

– బుర్ర శ్రీనివాస్, సీపీఎం మండల కార్యదర్శి

ఎన్నికల నియమావళి పాటించాలి



మాట్లాడుతున్న డీఎస్పీ నాగభూషణం

అర్వపల్లి : శాసనసభ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలని సూర్యాపేట డీఎస్పీ పి.నాగభూషణం కోరారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో పోలీసులు అనుసరించాల్సిన విధానాలపై మంగళవారం అర్వపల్లిలోని పోలీస్‌స్టేషన్‌లో తుంగతుర్తి, నాగారం రెండు సర్కిల్‌ల పరిధిలోని ఎస్‌ఐల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడారు. అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు చేపడితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్, ఎంసీసీ, ఎస్‌ఎస్‌టీ కమిటీలు నిరంతరం పర్యవేక్షిస్తుంటాయని తెలిపారు. నగదు రూ. 50 వేలకు మించి తీసుకెళితే సీజ్ చేస్తామని హెచ్చరించారు. తుంగతుర్తి అసెంబ్లీ పరిధిలో 326 పోలింగ్‌స్టేషన్లు ఉన్నాయని వీటిలో 55ప్రాంతాలు, 106 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మకమైనవని గుర్తించినట్లు చెప్పారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున ఫ్లెక్సీలు, పోస్టర్లు, వాల్‌రైటింగ్ ఉంటే స్వచ్ఛందంగా తొలగించుకోవాలని కోరారు. స్వేచ్ఛగా ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా డబ్బు, మద్యం పంపిణీ చేస్తే 1950 టోల్‌ఫ్రీ నంబరుకు ఫిర్యాదు చేయాలని కోరారు. తుంగతుర్తి అసెంబ్లీ రిటర్నింగ్ అధికారిగా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, శాంతిభద్రతలకు సంబంధించి సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం, నోడల్ అధికారిగా డీఎస్పీ రవికుమార్ వ్యవహరిస్తారని చెప్పారు. ఈ సమావేశంలో నాగారం, తుంగతుర్తి సీఐలు కె.శివశంకర్, బ్రహ్మమురారి, రెండు సర్కిల్‌ల పరిధిలోని ఎస్‌ఐలు బి.అంజిరెడ్డి, సైదులుగౌడ్, ప్రవీణ్, ప్రసాద్, నరేష్, రవీందర్‌నాయక్ పాల్గొన్నారు.

అనర్హులకు ఇళ్లు కేటాయించారని ధర్నా



నాగారంలో తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తున్న గ్రామస్తులు

నాగారం : డి.కొత్తపల్లిలో నిర్మించిన డబుల్‌బెడ్ రూం ఇళ్లను అనర్హులకు కేటాయించారని ఆరోపిస్తూ మంగళవారం పలువురు దరఖాస్తుదారులు, అఖిపక్షాల ఆధ్వర్యంలో సూర్యాపేట–జనగామ జాతీయ రహదారిపై ధర్నా చేశారు. సర్పంచ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం నాగారంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. డబుల్‌బెడ్ రూం ఇళ్ల పంపిణీని నిలిపివేయాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు అఖిలపక్ష నాయకులు మాట్లాడారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీలో నిజమైన అర్హులకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. కూడు, గూడులేని నిరుపేదలకు ఇళ్లు ఇవ్వకుండా.. పక్కా ఇళ్లు, వ్యవసాయ భూములు ఉన్న అనర్హులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు కేటాయించారని అన్నారు. ఇళ్ల కేటాయింపులో అవకతవకలు జరిగాయని, ఏకపక్ష నిర్ణయంతో అధికార పార్టీ కార్యకర్తలకే ఇళ్లు కేటాయించారని అన్నారు. ఎన్నిక కోడ్ అమలులో ఉన్నప్పుడు డబుల్‌బెడ్ రూం ఇళ్లను ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించడంతో విషయం తెలుసుకున్న ఎస్‌ఐ సైదులు తన సిబ్బందితో వచ్చి అఖిలపక్ష నాయకులను అదుపు చేశారు. అనంతరం ఈ విషయంపై తహసీల్దార్ వి.బ్రహ్మయ్య స్పందించి డబుల్‌బెడ్ రూం ఇళ్ల కేటాయింపుపై విచారణ చేసి, గ్రామసభ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి అర్హులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఆందోళనకారులు ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు కొండ మల్లేష్, గైగుళ్ల లింగయ్య, బయ్యం వెంకన్న, దండోలు వెంకటనర్సు, ఉప్పలయ్య, దొపటి అనిల్, మోదాల విజయ్, పేరుమళ్ల ప్రకాష్, వెంకన్న, రాజు, కిరణ్, బద్రి, యాకస్వామి, అమృతమ్మ, ముత్తయ్య, లింగస్వామి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఐకి సన్మానం



ఎస్‌ఐ సైదులును సన్మానిస్తున్న నాయకులు

నాగారం : నాగారం మండల నూతన ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టిన ఎస్‌ఐ ఎర్ర సైదులుగౌడ్‌ను మంగళవారం సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు యారాల నర్సింహారెడ్డి, పలువురు బీఆర్‌ఎస్ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్‌ఐను సన్మానించిన వారిలో తంగెళ్లపల్లి సతీష్, మహేష్, పడిశాల చంటి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కోడ్ వేళ.. తనిఖీలు ముమ్మరం



దురాజ్‌పల్లి వద్ద జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

శాసనసభ ఎన్నికలకు నగారా మోగడంతో జిల్లా అంతటా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో మద్యం, డబ్బుల రవాణా జరగకుండా చూసేందుకు గాను పోలీస్ యంత్రాగం తనిఖీలు ముమ్మరం చేసింది. ప్రధానంగా జిల్లా సరిహద్దు ప్రాంతాల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేసింది. అలాగే జిల్లాకు రాకపోకలు సాగించే ప్రధాన రహదారులపై పోలీస్ సిబ్బంది ఎక్కడికక్కడ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.

– సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సూర్యాపేట

వాల్ పెయింటింగ్స్, ఫ్లెక్సీల తొలగింపు



తిరుమలగిరిలో ఫ్లెక్సీలు తొలగిస్తున్న సిబ్బంది



తుంగతుర్తి : గొట్టిపర్తిలో..

తిరుమలగిరి : ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో తిరుమలగిరిలో మున్సిపల్ సిబ్బంది మంగళవారం వివిధ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలను, బ్యానర్లను తొలగించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్, సిబ్బంది పాల్గొన్నారు.

తుంగతుర్తి : కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడంతో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. దీంతో మంగళవారం తుంగతుర్తి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గ్రామ పంచాయతీ సిబ్బంది వివిధ పార్టీల ఫ్లెక్సీలు, బ్యానర్లు, జెండాలు, స్టిక్కర్లను, వాల్ పెయింటింగ్స్‌ను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భీంసింగ్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దిగుబడిపై పత్తి రైతుల దిగాలు



పస్తాలలో సాగు చేసిన పత్తి చేను

- పత్తిని పీడిస్తున్న చీడ పీడలు
- మొక్కల్లో లోపించిన ఎదుగుదల

నాగారం : పత్తి సాగు ఈసారి అన్న దాతల ఆశలపై నీళ్లు చల్లుతోంది. సీజన్ ఆరంభంలో వర్షాలు ఊరించగా.. తర్వాత డ్రైస్పెల్ (వర్ష విరామం)తో ఆందోళన నెలకొంది. వర్ష విరామ రోజులు ఎక్కువగా ఉండటంతో పత్తి మొక్కల్లో ఎదుగుదల లోపించి, పత్తి కాతపై ప్రభావం పడింది. గాలిలో తేమశాతం తగ్గడంతో పచ్చ పురుగు, తెల్లదోమల నివారణకు రైతులు ఇబ్బందులు పడ్డారు. ప్రారంభంలో కురిసిన వరుస వర్షాలకు పత్తిచేళ్లల్లో నీరు నిలిచి మొక్కల ఎదుగుదల లోపించింది. ప్రస్తుతం చీడ పీడల బెడద ఎక్కువై పత్తి చేళ్లు దెబ్బతింటున్నాయి.

దిగుబడి కష్టమే..

పత్తి సాగులో సహజంగా ఎర్రనేలల్లో అయితే ఎకరాకు 8 నుంచి 10క్వింటాలు, నల్లరేగడి భూమిలో ఎకరాకు సుమారు 15 క్వింటాలు దిగుబడి వస్తుంది. కానీ ఈ ఏడాది ఎకరాకు 6 క్వింటాల దిగుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. ప్రారంభంలో వరుసగా వర్షాలు కురియడం, ప్రస్తుతం వర్షాలు లేకపోవడంతో పత్తి దిగుబడి రావడం కష్టమేనని రైతులు భావిస్తున్నారు. అలాగే అధిక తేమ వల్ల పత్తిలో పూత, పిందె రాలిపోతుంది. చీడ పీడల నివారణకు వేలాది రూపాయలు పెట్టి మందులు పిచికారీ చేసినా ఫలితం ఉండటం లేదు.

మూడెకరాల పంట దెబ్బతింది



ఈ ఏడాది పత్తి ఆశించిన స్థాయిలో దిగుబడి వస్తుందని మూడు ఎకరాల్లో సాగుచేశాను. సీజన్ ప్రారంభంలో అధిక వర్షాలు కురిశాయి. కానీ ఆ తర్వాత వర్షాలు లేకపోవడంతో పత్తి పంట దెబ్బతింది. ప్రారంభంలో వర్షాలకు పత్తిచేనులో నీరు నిలిచి ఉండటంతో పత్తిమొక్కలలో ఎదుగుదల లోపించింది. ఇప్పటికే పత్తిసాగులో కలుపు, పిండి తదితర వాటికి ఎకరాకు రూ.10వేల వరకు పెట్టుబడి పెట్టాను. ఈ ఏడాది పెట్టిన పెట్టుబడి వస్తుందో రాదో అని ఆందోళనగా ఉంది.

– బండగొర్ల దుర్గయ్య, రైతు, పస్తాల

విధుల్లో చేరిన ఆశా కార్యకర్తలు

అర్వపల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని ఆశా కార్యకర్తలు చేస్తున్న సమ్మెను మంగళవారం విరమించుకున్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాత్కాలికంగా సమ్మెను విరమించి అర్వపల్లి పీహెచ్‌సీలో విధుల్లో చేరినట్లు ఆశాకార్యకర్తల సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పగిడిమర్రి పద్మ, జ్ఞానసుందరి తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జగదీష్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న గ్రామస్తులు

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని చెట్లముకుందాపురం నుంచి తిమ్మారెడ్డిగూడెం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 2కోట్ల నిధులు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ చెట్లముకుందాపురం గ్రామస్తులు మంగళవారం మంత్రి జగదీష్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు కొండమీది గోవిందరావు, మిర్యాల సతీష్, వాస రాములు, సైదులు, రాములు, నాగరాణి, బుచ్చయ్యాచారి, రామకృష్ణ, నాగార్జున, అంజయ్య, సోమయ్య, రామకృష్ణ, అంజి, బుజ్జయ్య, దేవయ్య, పరమేష్, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గ్రామ కమిటీ ఎన్నిక

ఆత్మకూర్ (ఎస్) : నెమ్మికల్ బీజేపీ గ్రామశాఖ కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా వీరబోయిన సుందరయ్య, ఉపాధ్యక్షుడిగా యడవెల్లి మధు, ప్రధాన కార్యదర్శిగా మాదగోని యాదగిరిగౌడ్, కోశాధికారిగా బెల్లంకొండ సైదులు, సహాయ కార్యదర్శిగా పెద్దింటి సైదులు, కార్యవర్గ సభ్యులుగా బెల్లంకొండ చినచక్రయ్య, కోతి మీనారెడ్డి, సోములు, రామచంద్రు, నాగయ్య, శివ ఎన్నికయ్యారు. అలాగే గౌరవ సలహారుడిగా దండా వెంకట్‌రెడ్డిని నియమించారు.

ఆయిల్‌పామ్ సాగు లాభదాయకం



కోదూరులో మొక్కలు నాటుతున్న ఏఓ, ఏఈఓలు

అర్వపల్లి : ఆయిల్‌పామ్ తోటలు రైతులకు ఎంతో లాభదాయకమని మండల వ్యవసాయ అధికారి ఆర్.శశిధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కోదూరులో రైతు వడకాల వెంకన్న వ్యవసాయ క్షేత్రంలో 5 ఎకరాల ఆయిల్‌పామ్ తోట సాగు పనులను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. నీటి వసతులు కలిగిన రైతులు ఆయిల్‌పామ్ సాగు చేసుకొని లాభాలు పొందాలని సూచించారు. ఈ పంటలు సాగుచేసే రైతులకు ప్రభుత్వం డ్రిప్ సౌకర్యం కల్పిస్తుందని, మొక్కలను రాయితీపై ఇస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నేరెళ్ల సత్యం, పతాంజలి ఆయిల్‌పామ్ కంపెనీ క్షేత్ర సహాయకుడు రంగు ముత్యంరాజు, రైతులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం



వినతిపత్రం అందిస్తున్న మట్టిపెల్లి సైదులు

ఆత్మకూర్ (ఎస్) : ఉపాధిహామీ చట్టాన్ని కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు విమర్శించారు. మంగళవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆత్మకూరు కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీఓ మల్సూర్ నాయక్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఢిల్లీలో మోదీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ఉపాధి పనిని తీసివేయాలని అనేక చర్యలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పులుసు సత్యం, వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సీఐటీయూ మండల కన్వీనర్ యాతాకుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీ పథకాలతో కాంగ్రెస్ గెలుపు ఖాయం



ఈదులవాగుతండాలో గ్యారంటీ కార్డులు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మావతి

మునగాల : రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో ఆరు గ్యారంటీ పథకాలతో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కోదాడ మాజీ ఎమ్మెల్యే ఎన్.పద్మావతిరెడ్డి జోస్యం చెప్పారు. గడపగడపకూ కాంగ్రెస్ పార్టీ ప్రచార యాత్రలో భాగంగా మంగళవారం ఆమె మండలంలోని ఈదులవాగుతండా, నేలమర్రి, వెంకట్రామాపురం, తాడువాయి, మాధవరం, విజయరాఘవపురం, రేపాల, సీతానగరం, నర్సింహులగూడెం, జగన్నాథపురం గ్రామాల్లో పర్యటించారు. తొలుత ఈదులవాగు తండాలోని ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాల గురించి ఆమె ప్రజలకు వివరించి గ్యారంటీ కార్డులను పంపిణీ చేశారు. ఈదులవాగుతండా, నేలమర్రి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నలబోలు సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో పద్మావతి సమక్షంలో బీఆర్‌ఎస్, సీపీఎంల నుంచి 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. తాడువాయిలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చిపాపయ్య ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, పార సీతయ్య, వంగవేటి రామారావు, మండల నాయకులు కొప్పుల జైపాల్ రెడ్డి, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, భీమపంగు శంకర్, బచ్చు అశోక్, దేవినేని రవి, ఉప్పుల జానకిరెడ్డి, ఎండీ.రషీద్, మాతంగి బసవయ్య, మండవ చంద్రయ్య, పనస విజయ్, లక్ష్మీనారాయణ, భిక్షంరెడ్డి, కాసర్ల బోస్, కాసర్ల కోటేశ్వరరావు, అమరబోయిన మట్టయ్యయాదవ్, కాలె సామియేలు పాల్గొన్నారు.

పచ్చని వాతావరణమే లక్ష్యంగా పనిచేయాలి

సూర్యాపేట రూరల్ : గ్రామాల్లో ఆకుపచ్చని వాతావరణం ఏర్పాటే లక్ష్యంగా అధికారులు పని చేయాలని, అందుకు గ్రామాల్లో నర్సరీలు ఏర్పాటు చేయాలని మండల ప్రత్యేక అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శిరీష అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీల్లో నర్సరీలు ఉన్నప్పటికీ ఇంకా కొత్త నర్సరీలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీఓ పరంకుశరావు, ఏపీఓ వెంకన్న, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మద్దిరాల : మండల పరిధిలోని కుంటపల్లిలో వన నర్సరీ నిర్వహణపై మండల ప్రత్యేక అధికారి శ్రీధర్ మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నర్సరీ నిర్వహణలో పాటించాల్సిన జాగ్రతలు, మొక్కల ఎదుగుదలకు ఎలాంటి పద్ధతులు పాటించాలనే అంశంపై వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఫారెస్టు అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ సరోజ, ఎంపీఓ రాజేష్, ఏపీఓ గుండు వెంకన్న, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి శిరీష



మద్దిరాల : అవగాహన కల్పిస్తున్న అధికారి శ్రీధర్

డీటీఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



నాగారం : పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు



పెన్‌పహాడ్‌లో..

నాగారం : మహబూబ్‌నగర్‌లో ఈ నెల 15, 16, 17 తేదీల్లో జరిగే డీటీఎఫ్ 5వ రాష్ట మహాసభలను విజయవంతం చేయాలని డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జి.ఆనంద్‌భాస్కర్ కోరారు. మంగళవారం మండల కేంద్రంతోపాటు పసునూర్ మోడల్‌స్కూల్‌లో డీటీఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణే ధ్యేయంగా డీటీఎఫ్ పనిచేస్తుందన్నారు. డీటీఎఫ్ రాష్ట్ర మహాసభలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో డీటీఎఫ్ మండల అధ్యక్షుడు బి.వెంకటమల్లు, ప్రధాన కార్యదర్శి బి.శ్రీహరి, మోడల్‌స్కూల్ ప్రిన్సిపల్ కుంట రమేష్, ప్రధానోపాధ్యాయుడు వర్దెల్లి మల్లయ్య, పల్స వెంకన్న, ఉపాధ్యాయులు రఫీ, రఘు, వీరేశం, శ్యాంసుందర్, అమ్జద్, కార్తీక్, యాకమల్లు, జగన్, మానసవీణ పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి

పెన్‌పహాడ్ : డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 15, 16, 17 తేదీల్లో మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహించే ఐదవ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని డీటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణ, వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి దశరథరామారావు కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ నకిరేకంటి రవి చేతుల మీదుగా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండలంలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

హైకోర్టులో కరివిరాల సర్పంచ్‌కు ఊరట

నడిగూడెం : మండల పరిధిలోని కరివిరాల గ్రామ సర్పంచ్ గుర్రం నీలిమా గాంధీకి హైకోర్టులో ఊరట లభించింది. ఇటీవల ఆమెపై వచ్చిన పలు ఆరోపణలతో ఆమె చెక్ పవర్ రద్దు చేసి పదవి నుంచి తొలగించారు. దీంతో ఆమె హైకోర్టును ఆశ్రయించడంతో హైకోర్టు మంగళవారం స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు సర్పంచ్ గుర్రం నీలిమా గాంధీ నడిగూడెంలో విలేకరులకు తెలిపారు. తనపై పలువురు తప్పుడు ఆరోపణలు చేయించి, తప్పుడు కేసులను బనాయించి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆమె ఆరోపించారు. హైకోర్టు తీర్పుతో తనకు న్యాయం జరిగిందన్నారు.

సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలి



మాట్లాడుతున్న తొగరు రమేష్

మునగాల : బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ కోఆర్డినేటర్లు పార్టీ గెలుపునకు కృషిచేయాలని పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సుంకర అజయ్‌కుమార్ కోరారు. మంగళవారం మండలంలోని మాధవరం, బరాఖత్‌గూడెం, ముకుందాపురం, ఆకుపాముల, కోదండరామాపురం, నర్సింహాపురం గ్రామాల్లో నిర్వహించిన బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కందిబండ సత్యనారాయణ, ఎలక నరేందర్‌రెడ్డి, ఉప్పుల యుగంధర్‌రెడ్డి, గోపిరెడ్డి నాగిరెడ్డి, ఎలక కవిత, నంద్యాల విజయలక్ష్మి, శ్యామ్‌సుందర్‌రెడ్డి, దార వెంకన్న, శాఖమూడి సత్యనారాయణ, ఐతరాజు వీరు, షేక్ సైదా, రాణి, గ్రామ శాఖల అధ్యక్షులు పాల్గొన్నారు.

అభివృద్ధికి పాటుపడాలి

కోదాడరూరల్ : పాస్టర్లు సామాజిక అభివృద్ధికి తమ వంతు పాటుపడాలని పాస్టర్ డాక్టర్ వి.యేసయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని నయానగర్‌లో గల బాప్టిస్ట్ చర్చిలో ప్రపంచ పాస్టర్స్ డే సందర్భంగా నిర్వహించిన ఆరాధన కార్యక్రమంలో మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు వంటిపాక జానకి యేసయ్య, కోటయ్య, జగ్గునాయక్, జాన్, మోజేష్, జ్యోతి, మౌనిక, మేరమ్మ, ద్రాక్షవల్లి ఉన్నారు.